క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడెం : విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురం, వేణు గోపాలపురం, కాగితరామచంద్రాపురం, వల్లా పురం గ్రామాల్లో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎస్‌కె.సైదా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమ నించి సహకరించాలని ఆయన కోరారు.

గోండ్రియాల సబ్‌స్టేషన్ పరిధిలో..

అనంతగిరి : మండలంలోని గోండ్రియాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గోండ్రియాల, చిమిర్యాల, మంగళితండా, కొత్తగూడెం గ్రామాలకు ఆదివారం ఉదయం ఎనిమిది గం టల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ కీర్తి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. నల్లబండగూడెం పరిధిలో విద్యుత్ లైన్‌కు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు ఆమె తెలిపారు.

బోరు ఏర్పాటు



ఉర్లుగొండలో తాగు నీటి బోరును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోతె : మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో తాగు నీటి సౌకర్యార్థం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిధులతో శనివారం చేపట్టిన బోరు ఏర్పాటు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సం తోష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్య క్షుడు మామిడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లంజపల్లి కృష్ణకుమార్, నాయకులు పులి ఈద య్య, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోశాలకు గ్రాసం అందజేత



గోశాలకు గడ్డి తరలిస్తున్న దాతలు

గరిడేపల్లి : మఠంపల్లి మండలంలోని మట్టప ల్లిలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న గోశాలకు గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డి పెండెం అరవింద్, శ్రీలక్ష్మి దంప తులు శనివారం ట్రాక్టర్ గడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొంపెల్లి కృష్ణశా స్త్రి, పుట్ట బక్కయ్య, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్, అంజయ్య, రాఘవరెడ్డి, పెండెం నాగయ్య, వీరయ్య, భక్తులు పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి రూ.50 వేల విరాళం



ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న రాజిరెడ్డి, అన్నపూర్ణ దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి నడిగూడెంకు చెందిన పందిరి రాజిరెడ్డి, అన్న పూర్ణ దంపతులు శనివారం ఆలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో రూ.50,116 విరాళం అందజేశారు. ఈ దాత దంపతులను సందర్భం గా ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఆలయ పూజారి కొడవ కంటి రాజశేఖర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

పఠన సామర్థ్యం పెంపొందించుకోవాలి



పుస్తకాలు అందజేస్తున్న ప్రథమ్ సంస్థ తెలంగాణ హెడ్ సుధాకర్

గరిడేపల్లి : విద్యార్థులు పఠన సామర్థ్యాన్ని పెం పొందించుకోవాలని ఎంఈఓ చత్రునాయక్ అన్నారు. శనివారం గరిడేపల్లి మండల పరిధిలోని తుంబాయిగడ్డ ప్రాథమిక పాఠశా లలోని గ్రంథాలయానికి ప్రథమ్ సంస్థ ఆధ్వ ర్యంలో ఆ సంస్థ తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం హెడ్ మంగళగిరి సుధాకర్ పుస్తకాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మానస, ఉపాధ్యాయులు స్వర్ణలత, రామకృ ష్ణ, ప్రథమ్ సంస్థ కో ఆర్డినేటర్స్ అనసూర్య, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా 'ఉపాధి' జాతర

- ఊపందుకున్న ఉపాధి హామీ పనులు
- రోజుకు రెండు వేల మంది కూలీలు హాజరు
- 600కు పైగా పనుల గుర్తింపు



నారాయణపురం చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు



బేతవోలులో కాలువ పూడికతీత పనులు చేస్తున్న కూలీలు

చిలుకూరు : మండలంలో గత పది రోజులుగా ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఆయకట్టు ప్రాంతం అయిన చిలుకూరు మండలంలో సాధారణంగా వ్యవసాయ పనులు పూర్తయిన తరువాత ఏప్రిల్ నెలలో సగం, మే, జూన్, జులై నెలలో మాత్రమే కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పిస్తారు. కానీ ఈ యాడాది అధికారులు ముందస్తుగా గ్రామాల్లో పనులు గుర్తించి ప్రారంభించారు. అయితే ఆయకట్టు మండలం కావడంతో ఉపాధి హామీ అధికారులు వరి నాట్లు వేసిన సమయంలో ఒక రకమైన పను లు, వ్యవసాయ పనులు పూర్తయిన తరువాత మరో రకమైన పనులు కల్పిస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఈ నాలుగు నెలల పాటు ముమ్మరంగా చేసేందుకు సంబంధిత అధికారు లు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రస్తుతం గ్రామా ల్లో కంపచెట్లు తొలగించడం, రోడ్ల మరమ్మతుల పనులు, కాలువ పూడికతీత పనులు, పంట కాలువ పనులు చేయిస్తున్నారు. అదేవిధంగా నాడేప్ కంపోస్టు పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, ఇంకుడు గుంతలు తదితర పనులు కల్పిస్తున్నారు.

600 పనుల గుర్తింపు..

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 600కు పైగా పనులు గుర్తించారు. సుమారుగా రూ.2 కోట్ల పను లు చేసే లక్ష్యంగా ఉపాధి హామీ పనులు చేస్తు న్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రోజుకు సగటున రెండు వేల మంది వరకు కూలీలు పనులు చేస్తున్నారు. జాతరను తలపించే విధంగా పనులు జరుగుతున్నాయి. ఎండలు మండిపోతున్నందున ఉపాధి పనులు జరిగే చోట షామియానాలు, మం చినీటి సౌకర్యం కల్పిస్తున్నారు.

100 రోజుల పని కల్పిస్తాం



గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరు గుతున్నాయి. ఇప్పటికే పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఆ ప్రకారం పనులు చేయిస్తున్నాం. నిబంధనల ప్రకారం ప్రతి కుటుం బానికి 100 రోజులు పని దినాలు వచ్చేలా చూస్తాం. కూలీలకు పనికి తగిన వేతనం అందే లా చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు పను లు జరిగే ప్రదేశాలను తనిఖీ చేస్తున్నాం.

– నిర్మల, ఏపీఓ, చిలుకూరు

ఎస్సీ సబ్‌ప్లాన్‌కు నిధులు మంజూరు చేయాలి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చింతా బాబు

కోదాడ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుం దని, వీటితో పాటు ఎస్సీ సబ్ ప్లాన్‌కు నిధులు మం జూరు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు చింతా బాబు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసి నట్లు ఆయన విలేకరులకు తెలిపారు. దళితుల సంక్షే మానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని, దళితులు కూడా కాంగ్రెస్‌కు అండగా ఉంటారని ఈ సందర్భంగా సీఎంకు తెలిపినట్లు ఆయన చెప్పారు.

'మంత్రి ఉత్తమ్‌ను విమర్శించే స్థాయి జగదీష్‌రెడ్డికి లేదు'

కోదాడరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మంత్రి ఉత్త మ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి శనివారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన బాధ లో జగదీష్‌రెడ్డి శుక్రవారం కోదాడలో జరిగిన బీఆర్ ఎస్ పార్టీ సమావేశంలో ఇష్టానుసారంగా మాట్లాడా రని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపో యినా 2019 ఎంపీ ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పో టీ చేసి గెలిచి తన సత్తా ఎంటో చూపించారని పేర్కొ న్నారు. మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాను అభి వృద్ధి చేశానని చెప్పుకుంటున్న జగదీష్‌రెడ్డి దమ్ముం టే నల్లగొండ ఎంపీగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు.

సమాచార అధికారుల ఫ్లెక్సీ మార్పు



చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చిన సమాచార అధికారుల పేర్ల ఫ్లెక్సీ



సాక్షిలో ప్రచురితమైన కథనానికి ముందు ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఫ్లెక్సీ

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడంపై శనివారం సాక్షి దినపత్రికలో 'నిర్లక్ష్య ధోరణి లో సిబ్బంది.. ప్రజలకు ఇబ్బంది' అనే శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి ఆరోగ్య కేంద్రం అధికారులు, సిబ్బంది స్పందించారు. ఆరోగ్య కేంద్రంలో గతంలో సమాచార అధికారుల పేర్లతో తప్పుగా ఉన్న ఫ్లెక్సీని మార్చి ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లతో కొత్త ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో ట్యాబ్లెట్ల వివ రాల పట్టికలో ప్రస్తుతం ఉన్న ట్యాబ్లెట్లు వివరాలు మాత్రమే రాశారు. రెండు నెలలుగా పీహెచ్‌సీకి మందులు రానిమాట వాస్తవమేనని పీహెచ్‌సీ సిబ్బంది తెలిపారు. త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం అభివృద్ధి కమిటీ సమావేశం కూడా నిర్వహిం చనున్నట్లు వారు పేర్కొన్నారు.

పాపయ్య ఆశయ సాధనకు పాటుపడాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన సీపీఎం నాయకుడు ఇందిరాల పాపయ్య ఆశయ సాధనకు పాటుపడాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం పాపయ్య వర్ధంతిని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపయ్య రైతాంగ సమస్యలపై పోరాడారని, పార్టీ బలోపే తానికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సీపీ ఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, కౌన్సిలర్ త్రివేణి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, శీలం శ్రీను, పి.హుస్సేన్, మురళి, వీరస్వామి, లింగమ్మ, వెంకన్న, నరసింహారావు, ఆదిలక్ష్మి, శ్రీనివాస్, శివ, వెంకట్ నారాయణ, తదితరులు ఉన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న వాసవీ, వనితా లెజెండ్ క్లబ్ కార్యవర్గ సభ్యులు

హుజూర్‌నగర్ : శ్రీరామ నవమిని పురస్కరించు కుని హుజూర్‌నగర్ పట్టణ వాసవీ, వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం శ్రీరామ మందిర సమాన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్వామి గాయత్రి ప్రథమ బహుమతి, కనుమర్లపూడి శ్రీదేవి ద్వితీయ బహుమతి, వీరవల్లి పద్మావతి తృతీయ బహుమతి, ఉప్పల కుమారి చతుర్థ బహుమతి గెలుపొందారు. వారికి నిర్వాహ కులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యవర్గ సభ్యులు పి.స్రవంతి, సీహె చ్.వాణి, టి.సుజాత, సీహెచ్.శ్రీలేఖ, పి.జాన్సీ రాణి, ఎం.నాగలక్ష్మి, ఎ.బిందు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు ఆరోగ్యం

మోతె : ప్రకృతి వ్యవసాయం చేపట్టి మనతో పాటు మన భావితరాలకు ఆరోగ్యం అందించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య అన్నారు. మోతె మండలంలోని రావికుంటతండాలో కూరగాయలు సాగు చేపట్టిన రైతులకు శనివారం ఆయన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి మాట్లాడారు. రసాయనాలు ఉపయోగించి కూర గాయల సాగు చేయడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని తెలిపారు. రసాయనాలు, పురుగు మందులతో నేలలో భూసారం తగ్గి పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు. నేల సారం పెర గాలంటే పచ్చి రొట్ట ఎరువులు, పశువుల ఎరువు, ఆకులు, అలములు వంటి వ్యర్థ పదార్థాలు వాడాల న్నారు. ఇంకా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వాడితే నేల సారం బాగా పెరుగుతుందన్నారు. వేప గింజల కషాయం, నిమస్త్రం, బ్రహ్మాస్త్రంతో చీడపీడల నివారించవచ్చని తెలి పారు. ప్రకృతి వ్యవసాయం తో కూరగాయల సాగు చేపట్టి లాభాలు పొందవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్సూర్, రైతులు వెంకటేష్, రమేష్, బీక్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామాలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

నేరేడుచర్ల : మండలంలోని కందులవారిగూడెం లో గల శ్రీకోదండ రామాలయం 24వ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ ఆధ్వ ర్యంలో గణపతి పూజ, పుణ్యావాచనం, మండప ఆరాధన, పంచామృతాభి షేకాలు, నీరాజన మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి బక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి అలివేలు, పోరెడ్డి పుల్లారెడ్డి, సీతమ్మ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

సూర్యాపేట : మండల పరిధిలోని బాలెంల గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శైజల అధ్యక్షతన శనివారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయ వాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుద ర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రభుత్వ న్యాయవాది తక్లమ ల్ల హుసేన్, న్యాయ సేవా సంస్థ సభ్యుడు మారపాక వెంకన్న, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, న్యాయవాది, వ్యక్తిత్వ వికాస నిపుణులు కోకా రంజిత్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన కస్తాల దిల్ కుమారుడు దయ పుట్టినరోజును పురస్కరిం చుకుని శనివారం పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో గల జిప్సీ అనాథ పిల్లల వసతి గృహంలో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠా యిలు పంచారు. కార్యక్రమంలో ధన్‌పాల్, చిన్ని, దిల్, ములకలపల్లి రాంబాబు, బొల్లెద్దు అరుణ్, కిరణ్, ప్రవీణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జలియన్ వాలాబాగ్ అమరులకు నివాళి



నేరేడుచర్లలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి జలియన్ వాలాబాగ్ అమరులకు ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ దురాగతానికి ఎంతోమంది స్వాతంత్య్ర సమరయోధులు అమరులయ్యారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, సభ్యులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, క్రాంతికు మార్, శ్రీనివాస్, సూర్యనారాయణరెడ్డి, సురేష్, సైదిరెడ్డి, శంకరాచారి, శ్రీను, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి

సూర్యాపేట : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక తను వెలికి తీసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిం చాలని డీఎస్పీ రవి అన్నారు. సూర్యాపేట పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో గత నెలలో నిర్వహిం చిన ఏఎస్‌టీఎస్‌ఓ ఫైనల్ లెవల్ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 500మంది విద్యార్థులు పాల్గొ న్నారు. అందులో 156మంది స్వర్ణ పతకాలను, 285 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లను సాధిం చారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యా ర్థులను శనివారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, కో ఆర్డినేటర్ నాగేందర్, ప్రిన్సిపాల్ సతీష్, స్కూల్ డీన్ ప్రవీణ్, ఐపీఎల్ ఇన్‌చార్జ్ కేఎన్ ఆర్, బ్యాచ్ ఇన్‌చార్జ్ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నల్లగొం డ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాని కోరుతూ శనివారం నడిగూడెం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నవరం, బృందావనపురం గ్రామా లకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జి బండారు కవిత, మండల అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సారా స్వాధీనం

తుంగతుర్తి : ఎక్సైజ్ పోలీసులు, సివిల్ పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏనుకుంట తం డా, మానాపురం గ్రామాల్లో సారా తయారు చేస్తున్న గృహాలపై శనివారం దాడులు నిర్వహిం చారు. ఏనుకుంట తండాకు చెందిన బానోతు లిం గమ్మ ఇంట్లో ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయ ప్రతిష్ఠకు ఉత్తమ్‌కు ఆహ్వానం



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో జరిగే విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, శ్రీరామ నవమి వేడుకలకు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిలు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ అలక సరిత, ఆలయ కమిటీ సభ్యులు కొణతం సత్యనారాయ ణరెడ్డి, రాచకొండ రాంమోహన్‌రావు, రమ ణారావు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం



జెడ్పీహెచ్‌ఎస్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల : పాఠశాల భద్రత కోసం పూర్వ విద్యార్థు లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం అభినంద నీయమని స్థానిక ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో 2003– 2004లో పదవ తరగతి చదివిన విద్యార్థులు రూ.30 వేల విలువ గల సీసీ కెమెరాలను అందజేశారు. శనివారం ఆ సీసీ కెమె రాలను ఎస్ఐ ప్రారంభించి మాట్లాడారు. అనంత రంహెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల లో రాత్రి వేళల్లో కాపలాదారులు లేక విలువైన సామగ్రి, రికార్డులకు భద్రత లేకపోవడంతో పూర్వ విద్యార్థులకు ముందుకొచ్చి సీసీ కెమెరాలు అందిం చడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పాఠ శాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రావణి, ఉపాధ్యా యులు నర్సకుమారి, పద్మావతి, సైదులు, రషీద్ ఖాన్, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నర్సింహారావు, కళ్యాణి, రవి, కృష్ణప్రసాద్, శ్రీనివాస్‌రావు, శ్రవంతి, కల్పన, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యా రంగ పరిరక్షణకు టీఎస్‌యూటీఎఫ్ కృషి



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

కోదాడ : విద్యా రంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి అన్నారు. శనివారం కోదాడలో ఆ సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామా జిక స్పృహ వంటి లక్ష్యాలతో తమ సంఘం పని చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఏప్రిల్ చివరి వారంలో గడపగడపకు తిరిగి విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మం డవ ఉపేందర్, ఆంజనేయులు, బచ్చయ్య, నక్క శ్రీను, అక్షపతి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పోషణబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోర్లు, బావు లు వట్టిపోవడంతో పాటు మిషన్ భగీరథ నీరు రాక అనేక గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. రోడ్లు గుంతలమ యంగా మారాయని, డ్రెయినేజీలు పూడిక తీయడం లేదని, వీధిలైట్లు లేవని తక్షణమే ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. జీపీ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, షేక్ కాశీం, నర్సింహాచారి, వెంకటయ్య, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూములు కబ్జా



కబ్జాకు గురైన కోమటికుంట ఊర చెరువు శిఖం భూమి

- అధికారుల పర్యవేక్షణ లేక రెచ్చిపోతున్న ఆక్రమణదారులు
- చెరువు శిఖం భూములు సర్వే చేసి చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



కోమటికుంట ఊర చెరువు శిఖం భూమిలో తవ్విన బావి

పాలకవీడు : మండలంలోని పలు గ్రామాల్లో చెరు వుల శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్ష ణ లోపంతో చెరువులను ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తు న్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటడం తో మండలంలోని చెరువులు వట్టిపోయాయి. ఇదే అదునుగా ఆక్రమణదారులు శిఖం భూముల కబ్జాకు పాల్పడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు.

కోమటికుంట ఊర చెరువులో..

కాగా, కోమటికుంట గ్రామంలోని సర్వే నంబర్ 167లో యాభై ఎకరాలకు పైగా ఊర చెరువు ఉం ది. ఈ చెరువు శిఖం భూములో గత వారం రోజులుగా బావుల తవ్వకం, యంత్రాల సాయం తో మట్టిని చదును చేసి ఆక్రమణలకు పాల్పడు తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఇటువైపు రాకపోవడంతో ఇదే అదు నుగా ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు వెంటనే స్పందించి చెరువులను సర్వే చేసి కబ్జాలను అరిక ట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

కోమటికుంట చెరువు ఆక్రమణలపై సమా చారం అందింది. సిబ్బందితో కలిసి చెరువును పరిశీలించాం. ఆక్రమణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. చెరువు మట్టి తరలింపునకు రైతులు ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. వ్యాపారస్తులు చెరువు మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

– సతీష్, ఎన్నెస్పీ ఏఈ, పాలకవీడు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



కొనుగోలు కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవం తం చేయాలని బీఎస్ లత అధికారులను ఆదేశిం చారు. శనివారం మండల పరిధిలోని సింగారెడ్డిపా లెం, మహ్మదాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు తగు సౌకర్యా లు కల్పించాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు కావాల్సిన గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచు కోవాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యాన్ని మిల్లర్లు దింపుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లయ్ డీఎం రాములు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఏఓ కృష్ణసందీప్, ఏఎస్ఓ పుల్ల య్య, ఏపీఎం అజయ్‌నాయక్, ఆర్ఐలు స్వప్న, మట్టయ్య, ఏఈఓ మనోజ్, గోపి, సీసీ చెన్నయ్య, విజయ, స్వరూప, శైలజ, నీరజ, సుమతి, చంద్ర కళ, లలితమ్మ, ఇందిరమ్మ, ఐకేపీ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.